



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబరు 20, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


# దళారులకు చుట్టం అవుతున్న స.హ చట్టం

## పంచాయితీ కార్యదర్శుల బ్లాక్ మెయిల్ చేస్తూ అడ్డంగా దొరికిపోయిన ఓ వ్యక్తి

## పంచాయితీకి పదివేలు ఇవ్వాలంటూ డిమాండ్

( వార్తా మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

సమాచార హక్కు చట్టాన్ని కొంతమంది తమకు చుట్టంగా మార్చుకుంటున్నారు. సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ కార్యాలయాలలోని వివరాలను అడుగుతున్న సదరు వ్యక్తులు, వివరాలను అధికారులు సకాలంలో అందజేయకపోతే, వారిని బ్లాక్ మెయిల్ చేయడం పరిపాటిగా మారింది. చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు నల్లగొండకు చెందిన ఒక వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద ఆదాయ వ్యయాలు, అభివృద్ధి పనుల కోసం చేసిన ఖర్చు... వివరాలను కోరారు. వివరాల్లోకి వెళితే... గత 15 రోజుల క్రితం చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు గ్రామ పంచాయతీల వారీగా పన్నులు వివరాలు, ఇతర ఆదాయ వనరుల గురించి వివరాలు తెలియజేయాలని కోరుతూ సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేసుకున్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తును గ్రామపంచాయతీలకు పోస్టు ద్వారా సదరు వ్యక్తి పంపారు.. ఒకవైపు ఎలక్షన్ల కారణంగా మరొకవైపు నేషనల్ పంచాయతీ అవార్డ్స్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు, అయినా సదరు వ్యక్తి కోరిన సమాచారం ఇవ్వాలి కనుక... మీరు కోరిన సమాచారం జిరాక్స్ ప్రతులకు సుమారు విలువను తెలియజేస్తూ ఆ ఖర్చును భరించాలని ప్రత్యుత్తరం పంపడం పంపారు. ఒకవేళ ఆ మొత్తం చెల్లించని యెడల ఒక తేదీ నిర్ణయించుకొని స్థానిక మండల కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసుకోగలరని తెలియజేశారు.. సమాచారాన్ని కార్యాలయపు పని వేళలో మాత్రమేనని తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు.. తను డబ్బులు చెల్లించలేనని రికార్డులు పరిశీలన చేసుకుంటానని బుధవారం రోజున స్థానిక మండల కార్యాలయానికి చేరుకున్నారు. తను కోరిన సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శులు రికార్డులు పరిశీలిస్తూ నాకు గ్రామ పంచాయతీ వారీగా పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులను బెదిరిస్తూ సమాచార హక్కు ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ తన



వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఈ సమాచారాన్ని కోరినట్లుగా వ్యవహరించడం తో విస్తు పోవడం పంచాయతీ కార్యదర్శుల వంతు అయ్యింది.

### దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ విభాగాలలో జరుగుతున్న పనుల గురించి ప్రజలు తెలుసుకునే వెసులుబాటును కల్పించే ఉదాత్తమైన లక్ష్యంతో తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేసే దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది దళారులు చేస్తున్న ఈ చర్యల వల్ల, సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగే ప్రతి ఒక్కరిని అధికారులు అనుమానించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# బూర నర్సయ్యను విమర్శించే అర్హత అధికార పార్టీ నేతలకు లేదు

## బీసీలు అంటే మొదటి నుంచి కెసిఆర్ కు చిన్న చూపే

## అందుకే బీసీల అభ్యర్థిత్వం పరిశీలించని గులాబీ బాస్

( వార్తా మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )



భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించే నైతిక అర్హత అధికార పార్టీ నాయకులకు లేదని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ అన్నారు. అధికార టిఆర్ఎస్ పార్టీలో బీసీ వాదాన్ని వినిపించినందుకే ఆయన్ని పొమ్మన లేక పొగబెట్టారన్నారు. ఉప ఎన్నిక లో మునుగోడు నియోజకవర్గ పరిధిలో 67% జనాభా కలిగి బీసీలకు టికెట్ ఇవ్వాలని కోరడమే ఆయన చేసిన తప్పా అంటూ ప్రశ్నించారు. బీసీలు రాజ్యాధికారంలో భాగస్వాములు కావడం ఇష్టం లేకనే, ఆదిపత్య కులాలకు చెందిన నేతల సారథ్యంలో కొనసాగుతున్న పార్టీలు, మనల్ని అణిచివేస్తున్నాయని బద్దుల శ్రీధర్ యాదవ్ మండిపడ్డారు. బీసీలు అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కు మొదటి నుంచి చిన్న చూపేనని, అందుకే కనీసం బీసీల అభ్యర్థిత్వాన్ని కూడా ఆయన పరిశీలించలేదని అన్నారు. మునుగోడు బీసీ నేతలను కూరలో కరివేపాకు మాదిరిగా తీసి పక్కన పెట్టి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.



# అందరిలోనూ అదే అసంతృప్తి

## బిజెపిలో చేరిన వారికి ముట్టని డబ్బులు

## బూతు కార్యకర్తలకు డబ్బులు పంచని టిఆర్ఎస్ నాయకత్వం

## ప్రచారం చేసే కార్యకర్తల గురించి పట్టించుకోని కాంగ్రెస్

## ఉప ఎన్నికతో జాతర తలపిస్తున్న గ్రామాలు

( వార్తా మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో ప్రధాన రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకుల ముఖాలలో తీవ్ర అసంతృప్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఉప ఎన్నికల సందర్భంగా భారీగానే డబ్బులు ముడుతాయని భావిస్తున్నా కార్యకర్తలు, నాయకులు... ఇప్పటివరకు డబ్బులు అందకపోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో పాలు పోనీ పరిస్థితి నెలకొంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయడంతో అనివార్యమైన మునుగోడు ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని మీడియాలో వార్తలు తెగ హల్చల్ చేశాయి. అయితే, రాజగోపాల్ రెడ్డి వెంట కాంగ్రెస్ వీడి బిజెపిలో చేరిన ద్వితీయ శ్రేణి నాయకులకు ఇప్పటివరకు ఇస్తామని చెప్పిన డబ్బులు ఇవ్వలేదు అన్న వాదనలు వినిపిస్తున్నాయి. గ్రామ, మండల స్థాయి నాయకులకు హోదా ను బట్టి ధరను స్థానిక నేతలు నిర్ణయించారు. అన్ని తామేనని చెప్పి, కిందిస్థాయి క్యాడర్ పార్టీ మారే విధంగా చొరవ తీసుకున్నారు. పార్టీ మారేటప్పుడు ఇస్తానని హామీ ఇచ్చిన డబ్బులు ఇవ్వకపోవడంతో వ్రతం చెడ్డ ఫలితం దక్కలేదన్న ఆవేదన కాంగ్రెస్ ను బిజెపిలో చేరిన నాయకులలో కనిపిస్తుంది. ఇక టిఆర్ఎస్ కార్యకర్తలది మరొకవిచిత్రమైన పరిస్థితి. ప్రతి గ్రామానికి ఒక ఎమ్మెల్యే ని ఇన్చార్జిగా నియమించడంతో, ఆయన వెంటనే అనుచర గణం పదుల సంఖ్యలో ప్రచారంలో పాల్గొంటున్నారు. స్థానిక కార్యకర్తలను వారు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు బూతు కార్యకర్తలకు ప్రచార నిమిత్తం అందజేసే నిధులను కూడా వారే స్వాహా చేస్తున్నారని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టిఆర్ఎస్ కార్యకర్తలు మండిపడుతున్నారు. ఇక ఎమ్మెల్యేలు, కార్పొరేషన్, జెడ్పి చైర్మన్ లకు మునుగోడు ఉప ఎన్నిక ఒక ఆటవిడుపుగా మారిందని, వారు సరదాగా కాలక్షేపం చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఉదయం కొద్దిసేపు ప్రచారాన్ని నిర్వహించి, మధ్యాహ్నం పేకాట ఆడుతూ కాలక్షేపం చేస్తుండగా.. సాయంత్రం మద్యంతో సేదతీరుతున్నారన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాల్సిన ఇన్చార్జీలు, స్థానిక కార్యకర్తలను విస్మరించడం ఏమిటో అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేస్తున్న కార్యకర్తలకు ఖర్చుల నిమిత్తం కూడా పార్టీ నాయకత్వం పైసలు పంపిణీ చేయడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయినా పార్టీ కోసం, ఆ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని తమ భుజస్కందాలపై వేసుకుని నిర్వహిస్తున్నారు. అయితే ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు సాయంత్రం కాగానే మందుతో విందులు చేసుకుంటుండగా... కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం లో జాతర వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా కార్యకర్తల హడావిడి, ఇంటింటికి ప్రచారాలు, ముఖ్య నేతల మీటింగు లు... హోరెత్తే మైకుల శబ్దంతో గ్రామీణులు వింత అనుభవాన్ని ఎదుర్కొంటున్నారు.




మునుగోడు ఉప ఎన్నికపై

మరిన్ని వార్తలు 4,5 పేజీల్లో



4లో

## తెరాస పార్టీకి గోరీ కట్టడానికే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

ధర్మపురి అరవింద్

## మునుగోడులో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి నన్ను గెలిపించండి



5లో


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

9199492224 50

# మృతురాలు ఈదమ్మ కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

## జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



కర్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్ గ్రామానికి చెందిన వరికుప్పల ఈదమ్మ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే కర్కల్ పహాడ్ చేరుకొని స్థానిక నాయకులతో కలిసి ఈదమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఈదమ్మ కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/ రూపాయల ఆర్థిక సాయం చేయగా, స్థానిక సర్పంచ్ నాగమణి వెంకోబా 10,000/ వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చిరా నాయక్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, సర్పంచ్ వెంకోబా నాగమణి, డైరెక్టర్ సేవ్య నాయక్, ఉప సర్పంచ్ శారద పాండు, గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, రమేష్, వీరయ్య, మహేష్, కృష్ణయ్య, బిచ్చ,నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 19 : బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అఖిలాండేశ్వరి కాలనీలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి డ్రైనేజీ మురుగు నీరు పొంగి ఇండ్లలోకి వస్తుండడంతో కాలనీవాసులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని డ్రైనేజీ సమస్య పరిష్కారానికై సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. స్పందించిన అధికారులు తమ సిబ్బందిని కాలనీకి పంపించారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ గారు కాలనీవాసులకు హామీ ఇచ్చారు.లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో అఖిలాండేశ్వరి కాలనీ అధ్యక్షులు ఎన్. నాగేశ్వరరావు,జాయింట్ సెక్రటరీ శారద,సెక్రటరీ రాజు,పాండురంగ విఠల్,అశోక్ కుమార్, విజయసాయి,రమేష్,శంకర్,అజయ్,వాటర్ వర్క్స్ సిబ్బంది,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు పేర్కొన్నారు. బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పెట్ లో 29 లక్షల రూపాయల తో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులు, మీర్జాల్ గూడ లో 22 లక్షల తో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య,ఏఈ దివ్యజ్యోతి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రాముయాదవ్,కాలని అసోసియేషన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజల కష్ట సుఖాల తెలుసుకొని వాళ్ల వెన్నంటే ఉంటున్న ఐక్యత ఫౌండేషన్



అమంగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని 14వ వార్డు ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన మల్లెపోగు శ్యామ్ గత కొంతకాలంగా దగ్గు, దమ్ము (ఆస్తమా) తో బాధపడుతూ ఉన్న విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైద్య ఖర్చుల కొరకు తక్షణ సాయం కింద రూ.5000 వేల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా మల్లె పోగు శ్యామ్ కు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా శ్యామ్ కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, కాలనీ యువకులు డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్. శివ. మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## భారత్ జోడోయాత్ర పబ్లిసిటీ కమిటీ సభ్యులుగా కల్వకుంట్ల సుజిత్‌రావు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 19 : రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర కమిటీలను టిపిసిసి నియమించింది ఇందులో భాగంగా తెలంగాణ పబ్లిసిటీ కమిటీ సభ్యులుగా టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు. నియమితు లయ్యారు ఈ మేరకు ఇంచార్జ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు కావున తెలంగాణలో అక్టోబర్ 23 నుండి భారత్ జోడోయాత్ర ప్రారంభం కానున్నది అక్టోబర్ 23 నుండి నవంబర్ 7 భారత్ జోడో యాత్ర ముగింపు కానున్నది. అప్పటి వరకు కమిటీ కొనసాగుతుంది కోరుట్ల నియోజ కవర్గం నుంచి కల్వకుంట్ల సుజిత్ రావు నియమి ంచినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదలు తెలిపారు

## ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే గెలుపొందడం హర్షణీయం



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 19 : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే గెలుపొందడం హర్షనీయమని మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగే మల్లికార్జున్ ఖర్గేతో కలిసి పని చేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమాన్ని మరింత విస్తరించే విధంగా పని చేస్తామని తెలిపారు.

## టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గా చిలుక రవి



టేకుమట్ల : వార్త మిర్రర్ : టేకుమట్ల మండల రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన చిలుక రవి ని టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గా. నియమించినట్లు , కాంగ్రెస్ పార్టీ రాష్ట సోషల్ మీడియా కార్యదర్శి భూపాలపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి యాంసాని నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా చిలుక రవి మాట్లాడుతూ. నా వంతుగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తానని అన్నారు. భూపాలపల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి యంసాని నాగరాజు అన్న కు మాజీ మంత్రి వర్యులు ఏఐసీసీ కార్యదర్శి మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాశ్ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జి గండ్ర సత్యనారయణ రావు , బండ శ్రీకాంత్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు. టేకుమట్ల మండల పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ అన్న కు, హృదయపూర్వక ధన్యావాదాలు అని తెలియజేశారు.




## ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మీకు సేవకుడిగా ఉంటా: స్వతంత్ర అభ్యర్థి కందండి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్. మునుగోడు ఉప ఎన్నిక ఒక నాయకుడి వ్యాపారం వల్లనే వచ్చిందని ప్రధాన పార్టీలు ఇప్పుడు వేల కోట్లు ఖర్చు పెట్టేది తిరిగి సంపాదించుకోవడం కోసమేనని అభివృద్ధి కోసం కాదని అన్నారు స్వతంత్ర అభివృద్ధిగా మునుగోడు ప్రజలు నాకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు సేవకుడిగా ఉంటానని జన్మనిచ్చిన నేల రుణం తీర్చుకుంటానని అన్నారు మణిపాల్ రెడ్డి

# మిర్యాలగూడలో అండర్ -13 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం




మిర్యాలగూడ వార్త మిర్రర్ : రాష్ట్రస్థాయి 8 వ సబ్- జూనియర్ అండర్13 బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ ఎరీనా నూతనంగా నిర్మించిన స్టేడియంలో పోటీల ప్రారంభోత్సవం వేడుకగా జరిగింది. ఈ పోటీలను శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని అన్నారు. ఉద్యోగాల భర్తీ లో విద్యలో క్రీడలకు రిజర్వేషన్లు ఉన్నాయని, ఈ పోటీల్లో పాల్గొన్న బాల బాలికలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణ కర్త, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి రంగా శ్రీధర్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగారావు, కౌన్సిలర్లు రవి నాయక్, దేశిడి శేఖర్ రెడ్డి, బండి యాదగిరి రెడ్డి , రుణాలు రెడ్డి, ఉదయ భాస్కర్ ,బంటు అలివేలు, రిటైర్డ్ ప్రిన్సిపల్ పి రవీందర్, ప్రముఖ న్యాయవాది నేచురల్ శ్రీనివాస్, క్లియో స్పోర్ట్స్ ఎరీనా నిర్వాహకులు ఏ చూరి శ్రీహర్ష, నేతి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి క్రీడాకారిణి సుజాతకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పూల్ సింగ్ తండాకి చెందిన వాలీబాల్ జాతీయ క్రీడాకారిణి సుజాత వాలీబాల్ ఆడుతుండగా తీవ్రంగా గాయపడడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఆస్పత్రికి వెళ్లి సుజాతను పరామర్శించి 10వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు.ఈ కార్యక్రమంలో వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, మాదాయ పల్లి సర్పంచ్ హైమావతి రామస్వామి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ ,ఆర్ లక్ష్మణ్ నాయక్ ,గ్రామస్తులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని మడతపల్లి,రామగుండలపల్లి గ్రామాలల్లో కోడెపాక సమ్మయ్య, జూపాక రమేష్ ఇటీవలే మరణించగా. తెలంగాణ తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదేశాలు మేరకు సిరికొండ అభిమానులు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గోపు బిక్షపతి, సూర నర్సింహారావు, బోయిన వినోద్ కుమార్, రఘు, లాంచని శివ, సూర మాజీ సర్పంచ్ సూర మహేందర్, మాజీ ఎంపీటీసీ నూనె వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, బోళ్ల తిరుపతి, కొడెపాక కుమార్, ఆరేపల్లి రమేష్, ఏలబోయిన పవన్, పోశాల వంశీ, వావిలాల రమేష్, మడికొండ రఘు, జూపాక మహేష్, జూపాక మొగిలి, మామిడి శ్రీకాంత్, మడికొండ మల్లయ్య, మడికొండ శంకర్, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల చదువు కోసం ఎన్నారైల చేయూత

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు కళాశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థిని ఎస్ కె నోమన్ ఆర్థిక పరిస్థితి తెలియడంతో 30,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అమెరికా మాట ప్రతినిధులు కొప్పుల ప్రణీత్ రెడ్డి, సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని స్థానిక అరోరా జూనియర్ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు మోజెస్, పవన్ కుమార్ ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ విద్యార్థి భవిష్యత్తులో చదువు ఉన్నత విద్యకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలియ చేశారు. పేద విద్యార్థి కి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ప్రతినిధులకు మన మిర్యాలగూడ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మన్యం శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో మనోహర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్న కుమారుడికి అన్ని విధాలుగా అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తర్నికల్ తాండకు చెందిన మూడవత్ రేవంత్ నాయక్ అనే బాలుడు గత కొద్ది కాలం నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని తర్నికల్ మాజీ సర్పంచ్ రాజు నాయక్ సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5,000 రూపాయలను అందజేశారు కార్యక్రమంలో తర్నికల్ మాజీ సర్పంచ్ రాజు నాయక్, గోపాల్,ముడవత్ రాజు,రవీందర్ ,చందు, భాస్కర్ నాయక్ చిన్న, వసురం, భీమా నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్ ,తాంద్ర శేఖర్,పాలాది శివకృష్ణ ,తాండ వాసులు పాల్గొన్నారు

# గాయపడిన గౌడన్నను ఆదుకుందాం.!

## మానవత్వాన్ని చాటుకుందాం



చిట్యాల : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామానికి చెందిన చుక్క దేవేందర్ గౌడ్ తన కులవృత్తి లో భాగంగా తాటి చెట్లు ఎక్కి కల్లు గీసేందుకై పక్క గ్రామమైన వరికోలు పల్లి శివారులో ఉన్న తాటి చెట్లు ఎక్కి తిరిగి తన ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో అతివేగంతో అజాగ్రత్తతో ఓ వ్యక్తి బైక్ నడుపుతూ దేవేందర్ గౌడ్ ను ఢీకొట్టగా కుడి కాలు పాదం నుజ్జునుజ్జు అయ్యింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామ స్తులు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు అతడికి శస్త్రచికిత్స చేసి, ఇక జీవితంలో దేవేందర్ గౌడ్ తాటి చెట్లు ఎక్కేందుకు పనికిరాడని తెలిపారు. ఆపరేషన్ కోసం అప్పు చేసి లక్ష రూపాయలు చెల్లించి డిచ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. దేవేందర్ గౌడ్ కనీసం నడవడానికి చికిత్స అందించాలంటే సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారని, రెక్కాడితేగాని డొక్కాడని తాము అంత సొమ్ము చెల్లించడం తమ తరం కాదని, తమను ప్రభుత్వం గానీ దాతలు కానీ సాయం చేసి ఆదుకోవాలని అతడి భార్య వేడుకుంటున్నది. పూరి గుడిసెలో దుర్భర జీవనం కొనసాగిస్తూ.. ఇద్దరు చంటిపిల్లలతో బతుకు బండిని లాగుతున్న చుక్క దేవేందర్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎవరైనా దాతలు అతడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిం చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. చుక్క దేవేందర్ గౌడ్ కు సహాయం చేయవలసిన దాతలు ఈ నెంబర్ 9100250310 కు ఫోన్ పే ద్వారా గానీ గూగుల్ పే ద్వారా గానీ పంపగలరు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని నాన్ చెరువు తండాకి చెందిన జటావత్ సాలి(38) అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది. ఈ విషయాన్ని TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలియచేయటంతో వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు ప్రకటించగా, బాధిత కుటుంబానికి యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో సర్పంచ్ గౌరి రవి నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోపీనాయక్, డిప్యూటీ సర్పంచ్ మహేందర్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పాండు నాయక్, జగన్ నాయక్, శంకర్ నాయక్, గోవింద్ నాయక్ తాండవాసులు, BRS నాయకులు పాల్గొన్నారు.



## విత్తనశుద్ధితో అధిక దిగుబడులు సాధ్యం

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 19 /10 : తెలకపల్లి విత్తన శుద్ధితో పంటలు అధిక దిగుబడులు సాధ్యమని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల విద్యార్థులు అన్నారు బుధవారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో రైతు సాయిబాబు పొలంలో పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు విత్తనశుద్ధి గురించి అవగాహన కల్పిస్తూ దాని వల్ల పొందే లాభాల గురించి వివరించారు.వేరుశనగ పొలంలో విత్తనశుద్ధి చేసే విధానం వివరించి చేసి చూపించారు. తామరపురుగుల ద్వారా వ్యాప్తి చెందే కాండం కుళ్ళు తెగులును తొలిదశలో అరికట్టడానికి కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 600 యాఫ్. యస్ 1 మిల్లీ లీటరు మందుతో శుద్ధి చేసిన తర్వాత 3 గ్రాములు మాంకోజెబ్ తో విత్తనశుద్ధి చేస్తే తిక్కాకు మచ్చ తెగులు, తుప్పు తెగులు వ్యాధిని అరికట్టవచ్చు. వేరు పురుగు సమస్య ఉన్న ప్రాంతాల్లో ఒక కేజీ విత్తనానికి 6.5 మి.లీ క్లోరోపైరిఫాస్ తో విత్తనశుద్ధి చేసి ముప్పై నిమిషాలు నీడలో ఆరబెట్టి శిలేంద్రనాశిని తో విత్తనశుద్ధి చెయ్యాలి అని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు బొడ సాయిబాబు, బాలయ్య, శ్రీను మరియు రావెప్ విద్యార్థులు మాధురి, నర్మద , మౌనిక, నికిత పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

హుజూర్ నగర్ అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి : అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి స్వర్ణ కి వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించాలని కోరుతూ వినతిపత్రం చేశారు. హుజూర్ నగర్ పట్టణం మండల పరిధిలోని గ్రామాల్లో అకాల వర్షం వల్ల పంట పొలాలు నేలకు ఒరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు పంట పొలాలు నష్టపోయిన రైతులు వివరాలు సేకరించి వారికి ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల సిపిఎం కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ తంగెళ్ల వెంకట చంద్ర చింతకుంట్ల వీరయ్య మండల రైతు సంఘం అధ్యక్షులు మేగడ రాములు కార్యదర్శి పిన్నపురెడ్డి వెంకటరెడ్డి రైతులు మదురి నరసింహ చా రీ రామకృష్ణారెడ్డి రేపాకుల వెంకన్న దుగ్గి పాండు వీరస్వామి శ్రీనివాసు షేక్ సైదా, పారుపల్లి శ్రీనివాస్, తంగెళ్ళ గోపరాజు, కట్టాశ్రీనివాస్,వీరబాబు తదితరులు పాల్గొన్నారు



## స్రవంతి గెలుపు కోసం కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం : డా. దూదిపాల వేణుధర్‌రెడ్డి

నాంపల్లి అక్టోబర్ 19 వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోదరి పాల్వాయి స్రవంతి ని గెలుపుకోసం రాజతండా, ముష్టిపల్లి, బండతిమ్మాపురం, సుంకుశాల, పులికుంట్ల, దేవత్ పల్లి, రేఖ్యాతండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన పిసిసి మెంబర్, పీ ఏ సీ ఏస్ ఛైర్మెన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ప్రజలను మభ్యపెడుతూ అనేక ఉచిత హామీలు ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎత్తేసి నేడు ఎ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నరు అని అన్నారు. నిరుద్యోగం పేదరికం పెరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రం లో ఉన్న తెరాసా ఎమ్ చేస్తున్నాయి అని అన్నారు. మళ్ళీ ఈ రెండు ప్రభుత్వాలకు అవకాశం ఇస్తే ప్రజలు ఇంతకంటే ఎక్కువ అనుభవించేల వారి పాలన ఉంటుందని గుర్తు చేస్తూ ప్రతి ఓటరు ఈ రెండు ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కోరారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, యన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భాగంగా ఫ్లాగ్‌డే కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థిని, విద్యార్థులకు ఓపెన్‌హౌస్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 19 : పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా జగిత్యాల జిల్లా శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరుల త్యాగాలను స్మరిస్తూ ఫ్లాగ్ డే, ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ రాజశేఖర్ రాజు, ఎస్. ఐ సతీష్ పోలీస్ విధులు, పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ,, ఆయుధలు ,పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్హెచ్ఓ రూమ్, స్టేషన్ రైటర్, లాక్ అప్స్, రిసెప్షన్, ఇన్చార్జి రూమ్, టెక్ టీం రూమ్, తదితర పరిసరాలను, విహెచ్ఎఫ్ వైర్లెస్ సెట్, ఆన్లైన్లో చూపించి వారు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏ విధంగా కేసు నమోదు చేయడం జరుగుతుంది, నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి చాలనాలు విధించే పద్ధతి షీ టీమ్ పైన అవగాహన కల్పించారు. ఈ యొక్క కార్యక్రమం లో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, ఎస్ .ఐ సతీష్ , శ్యామ్ రాజ్, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# సర్పంచ్ సంతోష్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

### ప్రభుత్వం నుండి కోటి రూపాయల ఎక్స్ గ్రెసియా మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యగం ఇవ్వాలి : టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 19 : ఇబ్రహీంపట్నం మండలం ముల రాంపూర్ గ్రామ సర్పంచ్ సంతోష్ కుటుంబాని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు. పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు.మాట్లాడుతూ సర్పంచ్ సంతోష్ మృతికి ప్రభుత్వం. స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల గ్రామల్లో ప్రజా ప్రతినిధులు ప్రాణాలు కోల్పోతున్నారు అని అన్నారు. ధనిక రాష్ట్ర%శీ% బంగారు తెలంగాణ అని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి ఎందుకు గ్రామ పంచాయితీ లో చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదు అని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే ప్రతి పల్లె అబివృద్ధి చెందాలని జువ్వాడి కృష్ణ రావు అన్నారు.అదే విధంగా తెరాస పార్టీకి సంబంధించిన సర్పంచ్ బిల్లులు రాక పుట్టెడు దుఃఖం తో ఆత్మహత్య చేసుకొని మరణిస్తే కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు.వారి కుమారుడి జన్మదిన వేడుకలను తెరాస ప్రజా ప్రతినిధుల తో జరపడం ఏంటి అని అన్నారు.వీరితో పాటు ఇబ్రహీంపట్నం మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్కిడి నర్సక్క. ఇబ్రహీంపట్నం మండల SC సెల్ అధ్యక్షుడు



దుదిగామ గంగాధర్. కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు .శ్రీనివాస్ రెడ్డి .తిరుపతి . రామానుజం.వెంకటాద్రి లింగారెడ్డి. అందే మారుతి. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపల్ రెడ్డి .గోపాల్.తదితరులు ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు



హుజూర్ నగర్ అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి : గత వారం రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు పొట్టకు వచ్చిన వరి పైర్లు మొత్తం నేల మట్టం అయి రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారని ప్రభుత్వం వెంటనే అధికారుల తో సర్వే చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తైసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తైసీల్దార్ కార్తీక్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల రూపాయల పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో వరి పైర్లు నేల వాలాయని, రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని, ఈ పరిస్థితి లో ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం వున్నదని ఆయన అన్నారు. యుద్ధ ప్రాధి పధిక మీద ప్రభుత్వం అధికారుల చేత సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబెర్ త్రిపురం సుధాకర్ రెడ్డి రైతు సంఘం నాయకులు జోనలగడ్డ తిరపయ్య మెండే లింగరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రెడిపంగు సైదులు, తాళ్ల తిరపయ్య, ఈద నాగరాజు, మెండే లింగరాజు, పులుగుజ్జుల నాగేశ్వరావు, మెండే లింగయ్య, చిక్కుల్ల శేషగిరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

గరిడేపల్లి, అక్టోబర్ 19. వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఏకరూప దుస్తువులను బుధవారం గరిడేపల్లి మండలం గారకుంటతండా గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఎస్ఎంసీ ఛైర్మన్ బచ్చలకూరి కోటయ్య, ప్రధానోపాధ్యాయురాలు సునీతతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు దుస్తువులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా సకల సౌకర్యాలతో విద్యను అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవింద్, గ్రామ పెద్దలు గుగులోతు లకుపతి నాయక్, బాణోతు రవీందర్ నాయక్, యువత గుగులోతు నరేందర్ నాయక్, గ్రామ కోదండ రామలయం & బోడ్రాయి ఉత్సవ కమిటీ చైర్మన్ బాణోతు వీరునాయక్, సత్యనారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు



# జిల్లా ఏర్పాటు ఉద్యమంలో మేము సైతం అంటున్న విద్యార్థులు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సినాప్సీ జూనియర్ కళాశాలలో జిల్లా ఏర్పాటు ఏర్పాటు విషయమై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురికి నాయకులు మాట్లాడుతూ అన్ని రకాల వనరులు అర్హతలున్న మిర్యాలగూడను జిల్లాగా చేస్తే పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లా ఏర్పాటు ఉద్యమంలో తాము సైతం భాగస్వాములమవుతమని విద్యార్థినిలు చెప్పారు. జిల్లా ఏర్పాటు ప్రజల అందరి ఆకాంక్ష అని నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జై మిర్యాలగూడ జిల్లా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఉద్యమములో తాము పాల్గొని ఉద్యమిస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు చేగొండి మురళి , జ్వాలా వెంకటేశ్వర్లు , సినాప్స్ కళాశాల డైరెక్టర్స్ T.సురేందర్ రెడ్డి, J. గిరిధర్ రెడ్డి మిర్యాలగూడను జిల్లాగా చేస్తే పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లా ఏర్పాటు ఉద్యమంలో తాము సైతం భాగస్వాములమవుతమని చెప్పారు. జిల్లా ఏర్పాటు ప్రజల అందరి ఆకాంక్ష అని నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు సయ్యద్, మోసిన్,లెక్చరర్స్ కలకుంట్ల కృష్ణయ్య, వేణు, హరి ప్రసాద్, రాజశేఖర్ రాజశేఖర్, నాగేందర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

మర్రిగూడ అక్టోబర్ 19 వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న మునుగోడు ఆడబిడ్డ పాల్వాయి స్రవంతి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో ఇంటింటా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ ..,ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు సిరాజ్ ఖాన్ యూవజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్ .వట్టిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి.గ్రామశాఖ అధ్యక్షులు నర్సిరెడ్డి.సేవ నాయక్, బిక్షపతి గౌడ్,భగత్,మహేష్, శివ,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి కేసీఆర్ కుటుంబమే బంగారు కుటుంబంగా మారింది

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా కొంపల్లి గ్రామస్థులతో బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ లో బంగారు తెలంగాణ అని చెప్పుకొని కెసిఆర్ కుటుంబమే బంగారు కుటుంబం అయిందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొందరికి అందుతున్నాయని కులాల వారిగా కులానికొక్క స్కీములు పెట్టి కులం వాళ్లని మభ్యపెడుతున్నాడని అన్నారు దళిత బంధు పేరుతో దళితులను మోసం చేశాడని అన్నారు ఈ మునుగోడు ఎన్నికల్లో కమలం ఓటేసి గెలిపిస్తే. మునుగోడు అభివృద్ధి చెందుతుందని రాబోయే ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని అన్నారు






## మునుగోడులో బిజెపికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది :మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శైలజ

వార్త మిర్రర్, నిఘా ప్రతినిధి : మునుగోడు నియోజకవర్గంలో బిజెపికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి నల్లగొండ మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శైలజ తెలిపారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని 96 బూతులో బిజెపి నాయకుడు చిలువేరు జంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి రాజగోపాల్ రెడ్డి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మునుగోడులో బిజెపి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నాయకుడు చిలువేరు జంగయ్య మాట్లాడుతూ తమబూతులో బిజెపికి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ప్రజలు బిజెపి వైపు ఉన్నారని తెలిపారు. గునుగంటి రాజు, చిలువేరు యాదయ్య, శీను, లింగారెడ్డి, అశోక్, కృష్ణ, శివ పాల్గొన్నారు.



## మునుగోడు ప్రచారంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### ఆమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : మునుగోడు నియోజకవర్గం నారాయణపూర్ మండల్ జనగాం విలేజ్ లోని ప్రచారం నిర్వహిస్తున్న జనగాం ఇంచార్జ్ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి తో కలిసి ప్రచారం నీర్వహిస్తూన అమంగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి గారు మాజీ ఎంపీపీ సీల్ శ్రీనివాస్ యాదవ్ చుక్కపూర్ గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు గుమ కొండ మాల్ రెడ్డి బిస్మా చారి కళ్ళు రాజేశ్వర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రభు రమేష్ శేఖర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## లెంకలపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముమ్మరా ప్రచారం :: కేతావత్ భీల్యా నాయక్

మర్రిగూడ అక్టోబర్ 19 వార్త మిర్రర్ : మునుగొడు నియేజక వర్గం మర్రిగుడ మండల పరిధిలో గల లెంకలపల్లిలో రెవంత్ రెడ్డి ఆదెశానుసారం లెంకలపల్లి గ్రామ ఇంచార్జులైన భూపాలపల్లి జీల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,టిపీసిసి నాయకులు భీల్యా నాయక్,పాల్వాయి స్రవంతి గెలుపే ద్యేయంగా ప్రచారం ముమ్మరం చేశారు.ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది అంటె అది కెవలం కాంగ్రెస్ హాయంలోనే నని గోవర్ధన్ రెడ్డి చెసీన పనులె వున్నాయని తెలియజెస్థూ ఇంటింటా ప్రచారం చెశారు.కాంగ్రెస్ పార్టీ మ్యనిపేస్టొ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మెహన్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అవినాష్ రెడ్డి,కిసాన్ సెల్ నల్లగోండ జీల్లా నాయకులు ఆదిరెడ్డి,లెంకల పల్లి నాయకులు రాజశెఖర్, దెవదాస్, యాదయ్య, మానుపాటి నర్సిహ్మా, కృష్ణయ్య,దాసరి వెంకన్న,మెతీరాం,నగెష్,జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు

### కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యి వివిధ పార్టీల నుండి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని జనగం ఎంపీటీసీ ఇన్చార్జ్ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమం పథకాలు అందాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుమలేష్, వార్డు సభ్యులు గడ్డం నరేష్, నాయకులు భాస్కర్ రెడ్డి, యేసు పాల్గొన్నారు.

# పాల్వాయి స్రవంతి గెలుపే ద్యేయంగా ప్రచారం

### జిల్లా ఉపాధ్యక్షురాలు జర్పుల లక్ష్మీ

నాంపల్లి అక్టోబర్ 19 వార్త మిర్రర్ : యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాంపల్లి మండలంపస్నూర్, ముష్టి పల్లి గ్రామపంచాయతి లో పత్తి క్షులీలను,మహిళాలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు జర్పుల లక్ష్మీ ,ఐవైసి జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు జర్పుల లక్ష్మి మాట్లాడుతూ పాల్వాయి స్రవంతి గెలుపే ద్యేయంగా ప్రచారం ముమ్మరం చెశారు.ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది అంటె అది కెవలం కాంగ్రెస్ హాయంలోనే నని గోవర్ధన్ రెడ్డి చేసిన పనులు ఉన్నాయని ప్రచారం చేశారు.కాంగ్రెస్ పార్టీ మ్యనిపేస్టొ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాగార్జునసాగర్ అధ్యక్షులు నాగరాజు, దేవరకొండ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతవత్ రమేష్ నాయక్ నాగార్జునసాగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి చందంపేట యువజన కాంగ్రెస్ నాయకులు సుభాష్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అరేగుడెం గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నా.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

### మంత్రి మల్లారెడ్డి

### కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలి: ఉమామధవరెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్: టీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం స్వచ్ఛందంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతిస్తున్నారని,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండలం అరేగుడెం, కాట్రేవు, రెడ్డిబాయి, గుండ్లబాయి, సైదాబాదు గ్రామాలలో చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు, అరేగుడెం సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి,మాజీ మంత్రి ఉమా మాధవ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పింఛన్లు, రైతు బంధు, రైతు భీమా అన్ని పథకాలు వస్తున్నాయన్నారు. కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ ఎక్కడా కనిపిస్తలేదని, ఎలక్షన్ల తర్వాత రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టర్ అవతరమెత్తుతాడాని అన్నారు. బీజేపీ ఇచ్చే డబ్బుల కోసం రాజీనామా చేసిండన్నారు. బీజేపీ తెలంగాణ ఏం చేసిందో చరప్పలని,అన్నింటిపైన జీ ఎస్ టి విధించి సామాన్యుల నడ్డి విరుస్తుందని తెలిపారు. పేద ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటాడని,ఎవరు ఎంత మభ్యపెట్టినా టీఆర్ఎస్ వెంటే ఉంటారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే మోటార్లకు మీటర్లు పెడతారని, పింఛన్లు కూడా బంద్ చేస్తారని మతతత్వ బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అరేగుడెం గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గ్రామానికి రోడ్డు,కరెంటు స్తంభాలు వెయిస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని కాలం చెల్లిన పార్టీ అని తెలిపారు. మాజీ మంత్రి ఉమా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి గ్రామాలలో ఉన్న సమస్యలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతో తొలగిపోతాయని అన్నారు.రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.అసహనంతో ప్రజలను తిడ్తున్న రాజగోపాల్ రెడ్డికి ప్రజలు బుద్ది చెప్తారన్నారు.ఆరేగుడెం గ్రామంనుంది 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి సమక్షంలో టీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి, బోడుప్పల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, ఆరెగూడెం సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి, కాట్రేవు సర్పంచ్ బచ్చు రామకృష్ణ, గుండ్ల బావి మాజీ సర్పంచ్ నందగిరి శ్యామ్, కాట్రేవు గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చు మల్లయ్య, నాయకులు భీమిడి వెంకటరెడ్డి, శాగ మల్లారెడ్డి, పిసాటి అంజిరెడ్డి, మారగోని అంజయ్య, భీమిడి ఇద్దం రెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్, సైదాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కందగట్ల మాధవరెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెరాస పార్టీకి గోరీ కట్టడానికే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

### ధర్మపురి అరవింద్

### ధర్మానికి అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మమే గెలుస్తుంది: రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఎన్నికలతో కేసీఆర్ ప్రభుత్వ పథనం ఆరంభమైందని,ఇప్పటికే భయంతో కేసీఆర్ కు జ్వరం పట్టుకుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ రాజ్ గోపాల్ రెడ్డి ఎందుకు రాజీనామా చేసిండు అని విమర్శిస్తున్న కేటీఆర్ గతంలో కెసిఆర్, హరిష్ రావు 2004 నుంచి 2014 దాకా ఎందుకు రాజీనామా చేశారని ప్రశ్నించారు. తెరాస ప్రభుత్వానికి గోరి కట్టడానికి, మోడీ సర్కారుని తెలంగాణకు తేవడానికి రాజ గోపాల్ రెడ్డి రాజీనామా చేసాడని చెప్పారు.కల్వకుంట్ల కవితను ఉద్దేశించి మాట్లాడుతూ లిక్కర్ రాణి తొందరలోనే జైలు వెళ్లేందుకు సిద్ధం అవుతుందన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ లీడర్స్ కెసిఆర్ కు బౌన్సర్లుగా మారారని అన్నారు. దొరల మీద భూస్వాముల మీద కొట్లాడిన కమ్యూనిస్టులు ఎందుకు కెసిఆర్ దొరకి సపోర్ట్ చేస్తున్నారని కమ్యూనిస్టు కార్యకర్తలే వాళ్ళ నాయకులను నిలదీస్తున్నారని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇస్తానని తెలంగాణ ప్రజలను కెసిఆర్ మోసం చేశాడని అన్నారు. నరేంద్ర మోడీ ఇంటి నిర్మాణానికి నిధులు ఇస్తుంటే వాటికీ కేసీఆర్ పంగ నామాలు పెడుతున్నాడని విమర్శించారు. కేసీఆర్ ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలలో పాట్నర్ లాగా మారి ప్రభుత్వ విద్యను ఆగం చేశాడని అన్నారు.వ్యవసాయం విద్య వైద్యం అన్నిటిలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమయిందన్నారు. తెలంగాణలోని ప్రతీ గ్రామంలో బెల్ట్ షాపులు పెంచి యువతను తాగుడుకు బానిసలు చేశారని తెలిపారు. ధరణి పోర్టల్ పేరుతో భూములను ఆగం చేశాడని, లా అండ్ ఆర్డర్ చేతుల్లో పెట్టుకొని రజాకార్లలాగా పాలన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హిట్లర్ లాగా వ్యవహరిస్తున్నాడన్నారు. సర్వ శిక్ష అభియాన్, సమగ్ర శిక్ష అభియాన్ కింద విద్యకు 10వేయిల కోట్ల రూపాయలు కాళేశ్వరంలో పెట్టాడని అన్నారు. డొల్ల మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ లాంటి మోసగాళ్ళను ప్రజలంతా చూస్తున్నారని, అందుకే రాజ్ గోపాల్ రెడ్డి లాంటి వారితో ప్రజలున్నారని, ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. కేసీఆర్ చెప్పిన ప్రతి మోసపు మాటకు 15 రోజుల్లో ప్రజలు ఓట్ల ద్వారా బుద్ది చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, ఆలె నాగరాజు, బండమీది మల్లేశం, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, పోలోజు వనజ అనిల్ కుమార్, కోయడ సైదులు గౌడ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, నాయకులు భాజపా చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఉడుగు వెంకటేశం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఎల్లంకి పాండు, మోగదాల రమేష్ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, నారెడ్డి దామోదర్ రెడ్డి, కడవేరు పాండు, గోశిక పురుషోత్తం, వనం ధనంజయ, దాసోజు బిక్షమాచారి, ఉడుగు యాదయ్య, లింగాల వెంకటేశం అధిక సంఖ్యలో భాజాపశ్రేణులు పాల్గొన్నారు.

## కుల సంఘాలను పిలిచి ప్రలోభాలకు గురి చేస్తూ మంత్రులు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుండ్రు: కె. రాములు



చౌటుప్పల్ వార్త మిర్రర్: మంత్రి మల్లారెడ్డి కుల సంఘాలను పిలిచి టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే డబ్బులు ఇస్తామంటూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కే. రాములు అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార టీఆర్ఎస్ పార్టీ, ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేల పట్ల కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఎలాంటి నిధులు కేటాయించకుండా కేసీఆర్ కక్ష సాధింపు చేస్తున్నారన్న ఉద్దేశంతో, తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో, మునుగోడు అతివేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కెసిఆర్ కు బై ఎలక్షన్ వస్తేనే అభివృద్ధి కనబడుతుందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మునుగోడును దత్తత తీసుకుంటానని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఇప్పటివరకు కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో ఎన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయో సమాధానం చెప్పాలన్నారు. అలాంటి వ్యక్తి మునుగోడుని ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. కెసిఆర్ కు మునుగోడులో ఓటమి భయం పట్టుకుందని, అందుకే మంత్రులను ఎమ్మెల్యేలను మునుగోడులో దింపారని, ఎంతమంది దిగినా రాజగోపాల్ రెడ్డి గెలుపును ఆపలేరని అన్నారు. మంత్రి మల్లారెడ్డి కుల సంఘాలను పిలిచి ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. మంత్రులే కాదు, కేసీఆర్ చెప్పినా కూడా మునుగోడు ప్రజలు వారి మాటలు విని పరిస్థితుల్లో లేరన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనను అంతం చేయడానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించి ప్రజలు ధర్మం వైపు నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, దూడల బిక్షం గౌడ్, గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం, అయ్యపూరి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ బాతరాజు సాయిలు, పాలకూర్ల జంగయ్య, చినుకని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలంలో దామర చింతలగూడెంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన పోత్నక్

చౌటుప్పల్ వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మండలంలో చింతలగూడెం దామర గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామాలలో ఇంటింటా మహిళలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన ప్రజా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు కనీస మౌలిక వసతులు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం స్కాలర్ షిప్ లు మహిళా సంఘాలకు ప్రభుత్వ పరంగా రుణాలు కలిపించి మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సహించిన ఘనత కాంగ్రెస్ పార్టీది మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసా కల్పించిన స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పాల్వాయి స్రవంతి చేతి గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.



# టిఆర్ఎస్ గెలుపుకు యువత,సైనికుల పని చేయాలి

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,ఎమ్మెల్యే గాదరి కిషోర్




సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : విద్యార్థి ఉద్యమకారులకు సముచితం స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపునకు యువత, విద్యార్థి నాయకులు సైనికుల పనిచేయాలని ఆయన కోరారు.టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషిచేసి పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ లో టిఆర్ఎస్వి, టిఆర్ఎస్ వై నాయకులు మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో తన వెంట నడిచి, స్వరాష్ట్ర సాధనకు కృషిచేసిన అనేకమంది ఉద్యమకారులను ఇప్పటికే సముచిత స్థానం లభించిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు విద్యార్థి ఉద్యమ నాయకులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇవ్వడంతో పాటు ఎంతో మందికి నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ మునుగోడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి గోస తీర్చారని, మునుగోడు ప్రజల అభివృద్ధిని ఎప్పుడు పట్టించుకోని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉప ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని యువతకు, విద్యార్థి నాయకులకు దిశనిర్దేశం చేశారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర గులాబీ దండు దళపతి సీఎం కేసీఆర్ వైపే యువత నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంట సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాన్ని వివరించి ఓటు అడగాలని టిఆర్ఎస్ వై, టిఆర్ఎస్వి నాయకులకు సూచించారు.ఈ ఉప ఎన్నికల్లో యువత పాత్రే కీలకంగా మారబోతుందని ఆయన పేర్కొన్నారు. 18 వేల కోట్లకు అమ్ముడుపోయిన రాజగోపాల్ రెడ్డి పై ఇప్పటికే టిఆర్ఎస్ విజయం ఖాయమైందని, మెజారిటీని భారీగా రాబట్టేందుకు యువత చురుగ్గా పాల్గొనాలని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువత కీలకంగా పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. చైతన్యవంతమైన మునుగోడు రాజగోపాల్ రెడ్డి అవినీతిని ఎప్పుడో గమనించిందని దీంతో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు తథ్యమని అభివర్ణించారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, టిఆర్ఎస్వి టిఆర్ఎస్ వై రాష్ట్ర నాయకులు పల్లె ప్రవీణ్ రెడ్డి, కృష్ణ, సతీష్ కుమార్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, టిఆర్ఎస్ వై మండల అధ్యక్షుడు సురేష్ తదితరులున్నారు.

# కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం

## మంత్రి గంగుల కమలాకర్



సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : ప్రజలు ఓట్లేసి గెలిపించేది అమ్ముడుపోవడానికి కాదని, కానీ,రాజ్ గోపాల్ రెడ్డి కాంట్రాక్టు కోసం అమ్ముడుపోయాడని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన సంస్థాన్ నారాయణపురం ఎంపీటీసీ-1 ఇన్చార్జిగా స్థానిక ముదిరాజ్ లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రజల కోసం కాకుండా, తన సొంత కాంట్రాక్టుల కోసం పనిచేస్తాడని తానే చెప్పుకుంటున్నాడని, అతనికి ఓటు ఎందుకు వేయా లన్నారు.ఇక్కడి మాజీ ఎమ్మెల్యే ఎందుకోసం రాజీ నామ చేసాడు,శివన్నగూడెం చెరువు కోసమా మేళ్ల చెరువు కోసమా ముదిరాజ్ సొసైటీ కోసమా అని ప్రశ్నించారు.నాడు ఓటేసి గెలిపిస్తే ఒక్కసారైనా మిమ్మల్ని కలిసాడా అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటెందుకు వేయాలో చెప్పాలన్నారు.నవంబర్ 3న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి,పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నిమ్మల నగేశ్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు

# మునుగోడులో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి నన్ను గెలిపించండి



మునుగోడు. వార్త మిర్రర్ : మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం భాగంగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి మరియు పిసిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కిష్టాపురం ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పై సహనం కోల్పోయి అసభ్యంతకర వ్యాఖ్యలు చేస్తున్నారని తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి ఎవరో తెలియక ప్రజలు అయెమయానికి గురవుతున్నారని ఎద్దవా చేశారు. ఎక్కడ చుసిన అభివృద్ధి సరిగ్గా లేదు అన్నారు. పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఈ గ్రామంలో రోడ్లు వేశారు కమిటీ హాల్, స్కూల్ ప్రహారి గోడ ఇలాటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారు అని చెప్పారు. ఈ సారి నన్ను గెలిపించాలని కోరారు నేను అభివృద్ధి చేసి చూపెడుతా అన్నారు .అదే విదంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో సరిగ్గా పేర్లు తెలియాలని వ్యక్తిని టిఆర్ఎస్ అభ్యర్థి నిలిబెట్టారు. ఈ తెలంగాణ నాలుగు ఉప ఎన్నికలు వచ్చాయి దాంట్లో రెండు బీజేపీ రెండు టీఆర్ఎస్ గెలిపించారు అక్కడ అభివృద్ధి చేస్తాం అలికి అద్దమువోలె చేస్తాం అన్నారు కానీ ఎటువంటి అభివృద్ధి జరగలేదు.ఈ ఇపుడు ఇక్కడ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిపించండి. ఒక సారి ఈ ఆడబిడ్డని గెలిపించండి అని కోరారు. ఒకడు పైసలు నమ్ముకుండు మరొక్కడు సీసాలు నమ్ముకున్నాడు మేము మిమల్ని నమ్ముకున్నం కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాములో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, పున్న కైలాష్, కిష్టపురం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బల్మూరు వెంకట్ , ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, గ్రామశాఖ అధ్యక్షులు సురిగి నరసింహ,సీనియరు నాయకులు, వార్డు మెంబెర్స్, పాల్గొన్నారు.

# పుట్టపాక ప్రచారంలో టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు శివ

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 19 : నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని పుట్టపాక గ్రామంలో కోరుట్ల పట్టణ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్ ఇంటింటా తిరుగుతూ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు ఆయనకు ఇన్చార్జిగా ఇచ్చిన పుట్టపాక గ్రామంలో ప్రచారాన్ని కోరుట్ల నియోజకవర్గంలోని టిఆర్ఎస్ శ్రేణులు భుజస్కందాలపై వేసుకొని ప్రతి రోజు గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్నారు.ఈ ప్రచారాలలోనియోజకవర్గంలోని పలువురు ఎంపీపీలు జెడ్ పి టి సి లు, సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ పట్టణ ,మండల అధ్యక్షులు, యూత్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు గ్రామానికి చెందిన టిఆర్ఎస్, సీపీఎం పార్టీలో శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.









# రాజగోపాల్ రెడ్డి వన్నీ మాయమాటలే


## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి

### తుమ్మలపల్లి గ్రామపంచాయతీ లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : మునుగోడు నియోజకవర్గం ప్రజలు నమ్మి గెలిపిస్తే నట్టేట ముంచిన రాజగోపాల్ రెడ్డి. బీజేపీ ముసుగు వేసుకొని మళ్ళీ వస్తున్నడాని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఈ సారీ నమ్మితే మళ్ళీ మాయమాటలతో ముంచేస్తాడాని విమర్శించారు. కాంట్రాక్టులకు అమ్ముడుపోయే ఇలాంటి మనిషికి ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్య ఉండే టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.నాంపల్లి మాండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీ లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని.ఆయన సీఎం గా ఉండడం మన అదృష్టమని అన్నారు. ఆయన సారథ్యంలోనే తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఘనవిజయం సాధిస్తారు

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 19 : మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తుందని డిసిసి మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు, ప్రచారంలో భాగంగా ఈరోజు చౌటుప్పల్ మండలం మందల్ల గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నాము అని నరేందర్ రెడ్డి తెలియజేశారు టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపుని ఆపలేరు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి షాబాద్ దర్శన్, నల్ల గోవర్ధన్ రెడ్డి యాట నాగరాజు, రేవూరి మహేందర్ రెడ్డి,యాట ముత్యాలు,యాట మంజుల, యాట గోవర్ధన్, యాటకమలమ్మ,ఒంటెద్దు ఎల్లమ్మ మంద వెంకట్ రెడ్డి,నీళ్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు






# రాజన్న.... ఓసారి నన్ను సుడన్న..

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార రథాన్ని వీక్షించడానికి వస్తూ అమ్మ పక్కకు జరగండి అంటూ నడవలేని పరిస్థితి ఆశతో రాజగోపాల్ రెడ్డి ని చూడనికి వస్తూ... వానొస్తే బురద ఎండకోడితే వేడి భూమి పై రెండు చేతులతో కాళ్ళను ముందుకు జరుపుకుంటూ వస్తూన్నాడు.ఆ..అభాగ్యుని అభిమానం వానలోనే తిరుగుతూ కళ్ళకు నీళ్లు తెప్పించే తీరులో కనిపించారు.



# టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ వార్డు మెంబర్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని వెంకంబావి తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డ్ మెంబర్ కొర్ర గాస్య నాయక్ గుడిమల్కాపురం ఎంపీటీసీ ఇంచార్జ్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచ్ పాండురంగ నాయక్ ,టిఆర్ఎస్ నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, బాలు నాయక్, వద్యా శంకర్, లాల్ సింగ్, మోహన్ పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లోకి చేరిక

## సిఎల్ శ్రీనివాస్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగం, ఆరేగుడెం గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బి. ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ప్రజాప్రతినిధులు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు



కిష్టాపురం జరిగిన కాంగ్రెస్ ప్రచార మిట్టింగ్‌కి గుర్రం సాహారితో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభిమాని



# మునుగోడు ఎన్నికల ప్రచారంలో మంత్రి హరీష్‌రావుతో కర్నే ప్రభాకర్ భేటీ

మర్రిగూడ వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక మర్రిగూడెంలో మంత్రి హరీష్ రావు తో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కలిసి ఎన్నికల్లో అన్ని మండలాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాల గురించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో యాదాద్రి గౌడ సంఘం అధ్యక్షులు కొండ గిరి గౌడ్ రాచకొండ రవి పోనుగోటీ అంజన్ రావు పాల్గొన్నారు

## దేవరకొండలో రోడ్డు ప్రమాదం యువకుడు దుర్మరణం



దేవరకొండ అక్టోబర్ 19 వార్త మిర్రర్ : దేవరకొండ మండల పరిధిలోని ఎల్లారెడ్డి బావి, పడమటిపల్లి గ్రామాల మధ్య బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎల్లారెడ్డిబావి నుంచి దేవరకొండ వైపు బైక్ పై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో నెల్లూరు జిల్లాకు చెందిన వెంకటరత్నం (24) అనే యువకుడు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు ఎల్లారెడ్డిబావి సమీపంలో బొగ్గు బట్టి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## పి.ఏ.పల్లి మండలంలో వివిధ కుటుంబాలను పరమార్శించిన కేతావత్ భీల్యా నాయక్, బాలు నాయక్

పీ. ఏ.పల్లి అక్టోబర్ 19 వార్త మిర్రర్ : దెవరకొండ నియెజకవర్గం పి.ఏ.పల్లి మండల పరిదిలొగల వద్దిపట్ల తండాలొ ఇటివలే మృతి చెందిన లిఖిత-లక్ష్మణ్ నాయక్ కుటుంబానికి పరమార్శించి వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజెశారు.మూల తండాలొ గల కాంగ్రెస్ సినియర్ నాయకులు కెతావత్ మూన్య నాయక్ దశకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రా పటానికి పూలమాల వెసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజెశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాన్,పిఎ పల్లి జెడ్పీటీసీ శొభరాణి ఏ.వి.రెడ్డి, ధర్మారెడ్డి,హరి నాయక్,మెతిరాం,బొద్య నాయక్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శ

పరకాల : వార్త మిర్రర్ : పరకాల మున్సిపాలిటీ 13 వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని మాతృమూర్తి కాంపెల్లి ఐలమ్మ పరమపదించగా. భూపాలపల్లిలో ఆమె పార్థివదేహాన్ని దర్శించి, పూలమాలలువేసి నివాళులు అర్పించి పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పక్షాన వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ పం˘కాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను,బిఆర్ఎస్ నాయకులు బొచ్చు భాస్కర్, చెరిపెల్లి శంకర్, నాగరాజు, లక్కం కుమార్, తుమ్మల అరుణ్, తదితరులు ఉన్నారు.



## రేపు బంగారిగడ్డ గ్రామంలో జరగబోయే పద్మశాలి బంధువుల సమ్మేళనం

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 19 : రేపు జరగబోయే బంధువుల సమ్మేళనం కార్యక్రమం దిగ్విజయం చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆనందభాస్కర్ తెలియజేశారు రేపు మునుగోడు నియోజకవర్గంలోని బంగారుగడ్డ గ్రామంలో ఒక ఫంక్షన్ హాల్ లో జరగబోయే పద్మశాలి ఆత్మీయుల సమ్మేళనానికి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాపోలు ఆనంద్ భాస్కర్ మాజీ పార్లమెంట్ సభ్యులు,ఆలే భాస్కర్ సీనియర్ పద్మశాలి నాయకులు తెలియజేశారు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ గెలిపించుకుంటే మన పద్మశాలీలకు ఉన్న కష్టాలు అన్ని కడతేరుతాయి అని మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, ఆలే భాస్కర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సెల్ కరిమికొండా అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు



## సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్ విండో డైరెక్టర్ మరియు మండల గౌడ సంఘ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల్ వెంకటేష్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ పెద్దాపూర్ సర్పంచ్ గోరింట శీను తలకొండపల్లి సర్పంచి లలిత జ్యోతి పెద్దాపూర్ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్ టోల్గేట్ శ్రీనివాస్ గౌడ్ బిజెపి సీనియర్ లీడర్ శేఖర్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు యువకులు పెద్దలు కలిసి వెంకటయ్య గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

### మేధావులరా కలిసిరండి

### తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్ కు మద్దతుగా నిలుద్దాం: మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



ఉర్కొండ: ఏ ఐ సీ సీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర జయప్రదం చేయాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. ప్రజాస్వామ్య విధంగా పాలన చేయకుండా వారి స్వప్రయోజనాల కోసం పాలిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అంతకుముందు ఉర్కొం డపేట మాజీ ఎంపీటీసీ రెడ్యా తండాకు చెందిన జె.రమేష్ నాయక్ ను పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆయుబ్ పాషా, శ్రీనివాస్ , గోపాల్, కంఠం విజయుడు, మనోహర్ రెడ్డి, చంద్రశేఖర్, రవి, రాఘవేందర్, వాడ్యాల విజయ్ కుమార్, రాజు, శ్రీశైలం, ఆది నారాయణ, జగదీష్, అనిల్, అంజి తదితరులు ఉన్నారు

# ఘనంగా గీతా పనివారాల సంఘం 65వ ఆవిర్భావ దినోత్సవం



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : గీత కార్మికుల వృత్తి చాలా గొప్పదని గీత కార్మిక హక్కులను పోరాడి సాధించిన ఘనమైన చరిత్ర గీత పనివారిల సంఘం అని జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,గీత పని వరాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి వారు మాట్లాడారు.1957 అక్టోబర్ 19న సూర్యాపేట తాలూకా గీతా పనివారాల సంఘం ఆవిష్కరించుకుని ఎన్నో ఉద్యమాలు ద్వారా హర్రాజు విధానాన్ని రద్దుచేసి సొసైటీలను ఏర్పాటు చేసిందన్నారు.ఎక్కే వాడిదే చెట్టు అని నినాదంతో చెట్టుపై హక్కులను సాధించిన ఘనత అన్నారు.ప్రమాదంలో మరణించిన గీత కార్మికులకు ఎక్స్రేషియా సాధించింది ధర్మ బిక్షం తన తుది శ్వాస వరకు పోరాడి 50 సంవత్సరాలకే పెన్షన్స్ సాధించిన ఏకైక సంఘం గీత పనివారల సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్ల నరసింహ గౌడ్,గంగాపురం శ్రీరాములు గౌడ్,మొగుదాల సత్తయ్య గౌడ్, నీళ్ల గాలయ్య గౌడ్,నీళ్ల యాదయ్య,వీరమళ్ల యాదయ్య,సూర్వి నరసింహ, గుండు నరసింహ, అంతటి అంజయ్య గౌడ్,రాపర్తి బుచ్చయ్య, బద్దం యాదయ్య, పెద్దగోని విష్ణు, అంజయ్య, రాజు, బొమ్మగాని చంద్రయ్య, బొడిగే నరసింహ, బత్తిని మల్లేష్,బొంగు బిక్షం, బొంగు యాదయ్య, మొగుదల సాయిలు,బద్దం బిక్షం,బద్దం జంగయ్య,బాలగోని బాలరాజ్, బండారి యాదయ్య, పందుల లక్ష్మయ్య, బొమ్మల రఘు,నీళ్ల రాజు గౌడ్, బొంగు మధు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నేత బిర్ల ఐయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు పట్టణంలో బీసీ కాలనీకి చెందిన పుదిచేరి ప్రవీణ్ కుమార్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ మెంబర్ ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల అయిలయ్య గారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ, ఏజాస్, మాజీ ఎంపీటీసీ జైనుదిన్, మన్నే సంతోష్, రాపోలు విక్రమ్, మండల్ యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్,పర్రె రమేష్, ఎన్ ఎస్ యు ఐ మండల్ అధ్యక్షులు సుంకరి విక్రం యూత్ వైస్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ ,రాకేష్,నవీన్,టౌన్ ఎన్ ఎస్ యు ఐ జావీద్, పోటా నరేష్, పోటా ప్రదీప్ పాల్గొన్నారు



## మునుగోడు అభివృద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యం

### భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం జై కేసారం గ్రామంలో ప్రచారంలో భాగంగా మునుగోడు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గలిపించలని గడపగడప తిరుగుతూ ప్రజలను కోరారు కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రమేష్ తెరాస జిల్లా నాయకులు. ర్యాకల శ్రీనివాస్ పల్లె పాటి కొండల్ సిలివేరు మధు తదితరులు పాల్గొనడం జరిగింది

## వెల్దండ గ్రామాలకు సిసి రోడ్ల ప్రొసిడింగ్ ను అందజేసిన జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం వివిధ గ్రామాలకు చెందిన సిసి రోడ్ల ప్రొసీడింగ్ పేపర్ ని సర్పంచ్లకు అందజేసిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ సీసీ రోడ్స్ , సైడ్ డ్రెయిన్లు కు , జెడ్పీ నిధుల ప్రొసీడింగ్స్ ను మండల ఎంపీపీ , వైస్ ఎంపీపీ , సర్పంచుల సంగం అధ్యక్షులు బూపతి రెడ్డి మరియు సర్పంచుల సమక్షంలో వెల్దండ సర్పంచులకు అందచేశారు వెల్దండ మండలనికి సంబంధించిన గ్రామాలకు జిల్లా ప్రజాపరిషత్ (జడ్పీ )నిధుల నుంచి 1)చెర్కూర్ గ్రామానికి 4 లక్షలు 2)పెద్దపూర్ గ్రామానికి 3లక్షలు 3) కేస్లీ తండాకు 3 లక్షలు 4)బొల్లంపల్లి తండా గ్రామానికి 3లక్షలు 5)కంటోన్ పల్లి గ్రామానికి 3 లక్షలు మొత్తం 16 లక్షలు (సీసీ రోడ్లు) ప్రొసీడింగ్స్ ను, సర్పంచ్ భూపతిరెడ్డి, ఎంపీపీ జైపాల్ నాయక్, ,వైస్ఎంపీపీ గోపాల్ నాయక్, మరియు ఆయ గ్రామ సర్పంచ్ లకు అందించినారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## కోనేటి లక్ష్మమ్మ ను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామానికి చెందిన కోనేటి లక్ష్మమ్మ అనారోగ్యనికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 3,000/- రూపాయలు వైద్య ఖర్చులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,కొండల్ యాదవ్,కోనేటి నర్సింహా, యాదయ్య, కుమార్, వీరయ్య,గిరి, గణేష్, తదితరులు పాల్గొన్నారు




## బీపీ, షుగర్‌కూ ఉచిత మందులు

సిద్ధిపేట : ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా షుగర్, బీపీ బాధితులతోపాటు క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పైలట్ ప్రా జెక్టు కింద ఒకటి, రెండు జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ పథకాన్ని త్వరలో రాష్ట్ర వ్యాప్తం గా విస్తరించనున్నా రు. నాన్ కమ్యునబుల్ డిసీజెస్ (ఎన్సీడీ) కిట్లను పంపిణీ చేయనున్నారు. ఇందులో నెలకు సరిపడా మందు లు ఉంటాయి. ఏఎన్ఎంలు స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి కిట్ అందజేస్తారు. మందులు ఎలా వాడాలో సూచనలు చేస్తారు.



## అనారోగ్యం తో బాధపడుతున్న శ్రీనివాస్‌రెడ్డినీ పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 19 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాఘుయిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యనికి గురైయారు . ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రామస్వామి,సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,కొండల్ యాదవ్,కోనేటి నర్సింహా, యాదయ్య, కుమార్, వీరయ్య,గిరి, గణేష్, తదితరులు పాల్గొన్నారు